విరాఠరూపం ధారణ చేస్తుంది, ఇక ముందుకు వెళ్ళే అనుభవం అవ్వదు. బలహీనం అయ్యి జ్ఞానాన్ని వదిలేస్తారు. మూడవ కారణం - పరస్పరం సంస్కారాలు కలవటం లేదు. సంస్కారాల యొక్క గొడవ జరుగుతుంది.

ఇప్పుడు ఈ అలజడి సమాప్తి చేయడానికి 1. సేవతో పాటు స్వయంపై కూడా పూర్తి ధ్యాస ఉండాలి. 2.ఎవరైనా సరే బాప్‌దాదా ముందు లేక నిమిత్త ఆత్మలు ముందు చాలా స్పష్టంగా ఉండాలి. ఒకవేళ సేవలో కూడా మీకు ఇది టూమచ్ అని అనుభవం అయితే ముందు మీ ఉన్నతి యొక్క సాధనం గురించి ఆలోచించాలి మరియు నిమిత్త ఆత్మలకు కూడా ఆ విషయం గురించి మీరు చెప్పవలసి ఉంటుంది మరియు క్రొత్తగా వచ్చే పిల్లలకు మొదట ఈ విషయాలపై ధ్యాస ఇప్పించాలి.

మీ సంస్కారాలను మొదటే పరిశీలన చేసుకోవాలి. ఒకవేళ ఎవరితోనైనా సంస్కారాల యొక్క గొడవ జరుగుతుంటే వాటి నుండి అతీతం అవ్వడమే మంచిది. ఏ పరిస్థితులలో సంస్కారాల యొక్క గొడవ జరుగుతుందో దానిలో వేరు అయిపోవడమే మంచిది.

ప్ర: ఒకవేళ ఏ స్థానంలో అయినా సేవ యొక్క ఫలితం రావటం లేదు అంటే మన యొక్క లోపమా లేక భూమి యొక్క లోపమా?

సమా: మొదట అన్ని రకాల సేవా సాధనాలను అన్ని రకాలుగా ఉపయోగించి చూడండి. ఒకవేళ అన్ని రకాలుగా సేవ చేసినప్పటికీ ఫలితం రాలేదంటే భూమిలో తేడా ఉన్నట్లే. ఒకవేళ మీలో ఏదైనా లోపం ఉండి సేవ పెరగకపోతే తప్పకుండా మీ లోపల మనస్సు, నా కారణంగా సేవ జరగటంలేదు అని తినేస్తూ ఉంటుంది. అటువంటి సమయంలో ఒకరికొకరు సహయోగం తీసుకుని ఫోర్స్ ఇప్పించాలి. మీ కారణంగా అయితే ఆ భూమి నుండి వచ్చే ఆత్మలు కూడా బలహీనంగా ఉంటారు, తీవ్రపురుషార్థులుగా అవ్వరు.

## సంగమయుగం యొక్క విశేష వరదానం.... అమరభవ! ......17-3-82

అమరనాథుడైన శివబాబా మాట్లాడుతున్నారు:-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క కల్ప కల్పాలుగా అధికారులైన ఆత్మలను చూస్తున్నారు. ఎవరెవరు శ్రేష్ఠ భాగ్యానికి అధికారి అయ్యారు అనేది చూసి సంతోషిస్తున్నారు. అధికారి ఆత్మలను చూసి ఈరోజు బాప్‌దాదా పరస్పరం ఆత్మిక సంభాషణ చేసుకుంటూ నవ్వుకుంటున్నారు. బ్రహ్మాబాబా అన్నారు - బాబా యొక్క దృష్టి ఎటువంటి ఆత్మలపై పడింది అంటే వీరు శ్రేష్ఠంగా తయారవ్వటం అసంభవం అని ప్రపంచం వారు ఎవరినైతే అనుకుంటున్నారో వారిపై పడింది. ప్రపంచం యొక్క దృష్టిలో అతి సాధారణమైన ఆత్మలుగా ఎవరైతే ఉన్నారో వారిని బాప్‌దాదా తన నయన రత్నాలుగా చేసుకున్నారు. పూర్తిగా నిరాశ చూపిన ఆత్మలను విశ్వం ముందు సర్వశ్రేష్ఠ ఆత్మలుగా చేసారు. కనుక బాప్‌దాదా తన యొక్క సేనలోని మహావీరులను, అస్త్రధారి ఆత్మలను చూస్తున్నారు - ఎవరెవరు సర్వశక్తివంతులైన పాండవసేన అయ్యి మైదానంలో ఉపస్థితులై ఉన్నారు అని. ఇంకా ఏమి చూసి ఉంటారు? ఎంత అద్భుతమైన సేన! ప్రపంచంవారి లెక్కతో చదువులేని వారిగా కనిపిస్తారు, కానీ పాండవ సేనలో నాలెడ్జ్‌ఫుల్ అనే టైటిల్ లభించింది. అందరు నాలెడ్జ్‌ఫుల్


Created by Universal Document Converter

కదా! శారీరకంగా నడవటానికి, లేవడానికి కూడా కష్ట పడతారు కానీ పాండవసేన యొక్క లెక్కతో సెకనులో పరంధామం వరకు వెళ్ళిరాగలరు. వారు కేవలం ఒక హిమాలయాలపైనే జెండా ఎగరేస్తారు. కానీ శివశక్తి పాండవసేన మూడు లోకాలలో తమ జెండా ఎగరవేసేసారు. భలే అమాయక ఆత్మలు కానీ ఎంత చతురమైన వారు అంటే విచిత్ర బాబాని కూడా తమవారిగా చేసేసుకున్నారు. అటువంటి సేనని చూసి బాప్‌దాదా నవ్వుకుంటున్నారు. దేశంలో అయినా విదేశంలో అయినా సత్యమైన బ్రాహ్మణాత్మలుగా సాధారణ ఆత్మలే అవుతారు. వర్తమాన సమయంలో వి.ఐ.పిలుగా పిలవబడేవారు అందరి దృష్టిలో ఉంటారు. కానీ బాబా దృష్టిలో ఎవరు ఉంటారు? వారు ప్రసిద్ధమైనవారు, కలియుగంలో ఆత్మల ద్వారా స్వార్ధం కారణంగా మహిమ చేయబడతారు. వారిది అల్పకాలిక కలియుగీ భూమి యొక్క మహిమ. ఇప్పుడిప్పుడే మహిమ ఉంటుంది, ఇప్పుడిప్పుడే ఉండదు. కానీ సంగమయుగీ పాండవసేనకు మరియు శక్తులకు మహిమ కల్పం అంతా స్థిరంగా ఉంటుంది. **ఎందుకంటే అవినాశి బాబా నోటి ద్వారా ఏదైతే మహిమ జరుగుతుందో అది అవినాశిగా అయిపోతుంది. కనుక ఎంత సంతోషం ఉండాలి!** ఈరోజుల్లో ప్రపంచంలో పేరు పొందిన శ్రేష్ట ఆత్మని గురువుగా భావిస్తారు. కనుక ఆ లౌకిక గురువు కూడా ఏదైనా విషయం ఎవరికైనా చెప్తే, గురువుగారు చెప్పారు కనుక అది సత్యం అని భావిస్తారు మరియు అదే నిశ్చయంలో ఉంటారు. నిశ్చయం ఆధారంగా నషా ఉంటుంది. అదే విధంగా మీ యొక్క మహిమ ఎవరు చేస్తున్నారు? ఇది ఆలోచించండి. శ్రేష్ట ఆత్మలూ! అని ఎవరు అంటున్నారు? అయితే మీకు ఎంత సంతోషం ఉండాలి! వరదాత, విధాత, భాగ్యవిధాత అయిన బాబా ద్వారా మీకు ఎన్ని టైటిల్స్ లభించాయి. ప్రపంచంలో ఎంత గొప్ప గొప్ప టైటిల్స్ ఉన్నా శ్రేష్ట ఆత్మలైన మీ యొక్క ఒక టైటిల్ ముందు వారి టైటిల్స్ గొప్ప కాదు. ఈ ఆనందం ఉంటుందా?

సంగమయుగం యొక్క విశేష వరదానం ఏమిటి? అమరుడైన బాబా ద్వారా అమరభవ! అనే వరదానం లభించింది. సంగమయుగంలోనే అమరభవ! అనే వరదానం లభిస్తుంది. ఈ వరదానాన్ని సదా స్మృతి ఉంచుకుంటున్నారా? నషా ఉంటుంది. సంతోషం ఉంటుంది, స్మృతి ఉంటుంది. కానీ అమరభవ యొక్క వరదానిగా అయ్యారా? ఈ ఏదైతే విశేషతను కార్యంలోకి తీసుకువస్తున్నారా? ఒకవేళ ఇప్పుడు ఈ వరదానం తీసుకోకపోతే ఇంకెప్పుడూ ఈ వరదానం లభించదు. అందువలన సమయం యొక్క విశేషతను తెలుసుకుని అమరభవ యొక్క వరదానిగా అయ్యానా అని పరిశీలించుకోండి. అమరం అనండి లేక విశేషం అనండి ఈ విశేష మాటను మాటిమాటికి ధ్యాసలో పెట్టుకోండి. అమరనాధుడైన బాబా యొక్క పిల్లలు ఒకవేళ అమరభవ యొక్క వారసత్వానికి అధికారిగా కాకపోతే ఏమంటారు? చెప్పవలసిన అవసరం ఉందా?

ఈవిధంగా సదా బాప్‌దాదా యొక్క నయనాలలో ఇమిడి ఉండే కంటి రత్నాలకు, సదా వరదాత ద్వారా వరదానాలను పొందే వరదాని మూర్తులకు, శ్రేష్ట భాగ్యవంతులకు, సదా విశ్వం ముందు మెరిసే సితార అయ్యి విశ్వానికి వెలుగు ఇచ్చేవారికి, ఈవిధమైన సంగమయుగీ పాండవ శివశక్తి సేనకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.



Created by Universal Document Converter